# కర్మభూమి

సత్యం మందపాటి

హైదరాబాద్‌లో ట్రెయిన్ దిగగానే రిక్షా ఎక్కి విద్యానగర్‌లో మామయ్యావాళ్ళింటికి బయలుదేరాను.

అబిడ్స్‌మీదుగా చాలా వేగంగా పోతున్నది రిక్షా. మామయ్య యింటో వున్నాడో లేదో! గుంటూరునించి బొంబాయి వెడుతున్నా, బొంబాయినుంచి గుంటూరు వెడుతున్నా ఒక రోజు ప్రయాణం ఆపుకుని హైద్రాబాద్‌లో దిగటం గత రెండేళ్ళుగా ఒక అలవాటుగా సంక్రమించింది. పోయినసారి అర్నెల్లక్రితం గుంటూరునించి బొంబే వెడుతూ, హైదరాబాద్‌లో దిగి మామయ్యావాళ్ళింటికి వెళ్ళినప్పుడు జరిగిన సంఘటన ఇంకా మనసులో మెదులుతూనే వుంది.

మామయ్యకు ఒకే కూతురు. ఆరేళ్ళు వుంటాయేమో! ఎర్రగా, బొద్దుగా, చక్కటి కనుముక్కు తీరుతో ముచ్చటగా వుంటుంది.

**మామయ్య కళ్ళలోకి సూటిగా చూశాను. ఆయన ఎంతగట్టి నిర్ణయం తీసుకున్నాడో చెబుతున్నాయా కళ్ళు. అంతేకాదు ఆ కళ్ళలో శారద మామూలుగా అవుతుందనే ఆశ ప్రస్ఫుటంగా కనపడుతున్నది ఆయన అంతదృఢమైన నిశ్చయంచేసుకున్నాక మార్చాలని ప్రయత్నం అవివేకం**

కానీ ఒక్కటే లోపం. చిన్నప్పుడే పోలియో రావటంవల్ల ఒక కాలు పూర్తిగా పడిపోయింది. పాకటంతప్ప కాళ్ళమీద నడవలేదు. ఆ ఒక్క లోపం తప్పితే పిల్ల చాలా తెలివిగలది, చురుకైనదీను.

మిగతా ఏ విధమైన బాధలూ లేకపోయినా మామయ్యనీ, అత్తయ్యనీ జీవితాంతం వేధించే సమస్య అది.

మామయ్య ఈ విషయంలో చేయని ప్రయత్నమంటూ లేదేమో! చాలామంది డాక్టర్లకు చూపించాడు. ఎన్నోవేల రూపాయలు ఖర్చుపెట్టాడు. ఎవరో స్పెషలిస్ట్ మద్రాస్ వచ్చాడనీ, బెంగుళూరులో వున్నాడనీ, వెల్లూరులో వైద్యం చేస్తారనీ, దాదాపు నాలుగు ఏళ్ళనుంచీ తిరుగుతూనే వున్నాడు. డబ్బు ఖర్చు, శ్రమతప్ప ఫలితంమాత్రం కనపడలేదు.

పోయినసారి వాళ్ళింట్లో దిగినప్పుడు, ఆయన ఒక కొత్త విషయం చెప్పాడు.

"ఒరేయ్! ఈ డాక్టర్లవల్ల శారద జబ్బు నయం కాదురా! నాకు ఒకేఒక్క మార్గం కనపడుతున్నది. అలా చేస్తే శారదకు మళ్ళీ కాలువచ్చి, చక్కగా నడుస్తుందని నాకెందుకో బాగా నమ్మకంగా వుంది" అన్నాడు.

ఆయన ఉద్దేశ్యం ఏమాత్రం అర్థంకాక, ఆశ్చర్యపోయాను.

"నీకు ఇలాటివాటిమీద నమ్మకాలు లేవని నాకు తెలుసు. అయినా నేను విన్నదాన్నిబట్టి, చూసినదాన్నిబట్టి ఆలోచిస్తే, నీ ఆలోచనలే నాకు మూఢంగా కనిపిస్తున్నాయి...." ఏదో ఆలోచిస్తూ కొంచెం ఆగాడు మామయ్య.


ఆయన ఏం చెబుతాడో కొంచెం అర్థం అయినా, ఏమీ మాట్లాడకుండా కూర్చున్నాను.

"మా ఆఫీసులో కిషన్‌రావ్ నీకు తెలుసు గదా! మన ఇంటికి మూడిళ్ళవతల వుంటాడు. ఆయనకి ఎన్నాళ్ళనుంచో ఆస్థమా వుంది. డిసెంబర్ నెలలో ఈ హైదరాబాద్‌లో బాగా చలిగా వుంటుందేమో, పాపం ఒకటే బాధ పడిపోతాడు. దాదాపు ప్రతి రాత్రీ నిద్రలేకుండా కూర్చునే వుంటాడు. ఒక్కోరోజు అయితే టాబ్లెట్స్‌తో తగ్గక, అర్ధరాత్రి డాక్టర్‌ని పిలిపించి యింజక్షన్స్ కూడా చేయించుకునేవాడు. అల్లోపతీ, ఆయుర్వేదం, హోమియో.... ఇలా ఆయన వాడని మందు అంటూ ఏమీ లేదు. చివరికి ఆయనకి బాబాగారి విషయం తెలిసిందట...."

అయితే యిదేనన్నమాట మామయ్యకు అంత నమ్మకం కలిగించిన విషయం. మాట్లాడకుండా వూరుకుని, చెప్పమన్నట్టుగా తల మాత్రం వూపాను.

"సరే! ఆయనమీద నమ్మకం వున్నా లేకపోయినా, ఏ పుట్టలో ఏ పాము వుందో అని, రెండొందల యాభయిమైళ్ళు ప్రయాణం చేసి బాబాగారి దగ్గరికి వెళ్ళాడు. బాబాగారు యితని సంగతంతా విని, ఆయన గుండెలమీద చేత్తో నెమ్మదిగా రాశారుట! ఆయనచేయి తగలగానే కిషన్‌రావ్‌కి బాధ అంతా తీసేసినట్టు అనిపించిందట! తర్వాత బాబాగారు చిటికవేసి, గాల్లోనించి కొంత విభూతి తీసి పొట్లంకట్టి కిషన్‌రావుకి ఇచ్చారుట! తర్వాత కిషన్‌రావ్ రోజూ ప్రొద్దున్నా, సాయంత్రం బాబాగారి ఫోటోకి పూజా, భజనాచేసి ఆ విభూతి తినేవాడు. అలా మూడు నెలలు చేసేసరికి ఆయనకు ఆస్థమా పూర్తిగా తగ్గిపోయింది. ఇప్పుడు హాయిగా వున్నాడు—"

"డిసెంబర్‌లో ఆస్థమా వచ్చినప్పుడు ఆయన బాబాగారి దగ్గరకు వెళ్ళాడు. తర్వాత మూడు నెలలు విభూతి తింటూ బాధపడ్డ తర్వాతనే ఆయనకు ఆస్థమా తగ్గిందన్నమాట! ఇక్కడ నువ్వొక విషయం గ్రహించలేదు



మామయ్యా—'విభూతి కోర్స్' పూర్తయేసరికి పమ్మరాచ్చేసింది. ఎండా కాలంలో సాధారణంగా ఉబ్బసం రోగులందరికీ విశ్రాంతి కాలం. ఉబ్బసం రాదు. అందుకని మీ కిషన్ రావ్‌గారు తగ్గిందని అనుకుంటూ వుండవచ్చు. ఇంకా నాలుగు నెలలు ఆగమను. అప్పుడు కూడా రాకపోతే, ఉబ్బసం పూర్తిగా తగ్గినట్టు

లెక్క. బాబాగారు మహాత్యంగలవాడిక్రిందే లెక్క. క్వాలిఫైయిడ్ డాక్టర్లందరూ బాబాగారి శిష్యులుగా మారిపోవచ్చు. ఏమంటావ్!"

"ఏమనేదేమిట్రా పిచ్చి కుంకా! అన్నీ అపచారపు మాటలు. కళ్ళు పోతాయి అలా మాట్లాడితే!" కసిరింది అత్తయ్య.

మామయ్య ఒక క్షణం ఆగి తర్వాత అన్నాడు.

"ఒరేయ్! నేను ఇలా ఒక్క కేసు చూసి నమ్మే రకాన్నికాదు. ఎన్నో విషయాలు విన్న తర్వాతనే నమ్మకం ఏర్పరచుకున్నాను. మోసాలుచేసే బాబాలు, అమ్మలూ వుండవచ్చు. కానీ అందరూ అలాటివారే అనుకోవటం పొరపాటు. మా ఆఫీసలో హెడ్‌క్లర్క్, వాళ్ళ పెద్దబ్బాయికి బాబాగారి చలవవల్లే ఉద్యోగం వచ్చింది. మా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భార్యకి పిల్లలు లేకపోతే, బాబాను దర్శించిన తర్వాతనే కడుపుతో వుంది. ఇలా ఒకటికాదు. ఎన్నో నిదర్శనాలు వున్నాయి".

"ఎంతో రేషనల్‌గా వుండే నువ్వు కూడా ఇలాటివి నమ్ముతావేం మామయ్యా! అవన్నీ శుద్ధ మూఢనమ్మకాలు. విభూతితో అన్ని పనులూ పూర్తయిపోతే, దేశంలో యింత రిసెర్చి, శాస్త్రజ్ఞానం, టెక్నాలజీ డెవలప్‌మెంటు ఎందుకు? వాటికోసం దేశవిదేశాల్లో యింత డబ్బు తగలెయ్యటం ఎందుకు?

"ఒరేయ్ - అనవసరంగా ఆర్గ్యూ చేయకు. నాకు నమ్మకం కలిగింది. నేను శారదను అక్కడకు తీసుకుపోయ చూపించదలచుకున్నాను. అంతే-"

"నీకు డబ్బులు లెక్కలేకపోవచ్చు మామయ్యా. కాని నీలాటి వాళ్ళందరూ యిలాటి వాళ్ళను నమ్మితే, ప్రజలందరూ కూడా గుడ్డిగా ఈ బాబాల్ని నమ్మేస్తారు. చేతిలో డబ్బులేకపోయినా, అప్పుచేసో, అడుక్కుతినో, డబ్బు సంపాదించి ఈ బాబాల చేతుల్లో పోస్తారు. అన్నివిధాలా నాశనం అయ్యే దాకా వాళ్ళు ఈ పిచ్చి నమ్మకాల్ని వదులుకోరు-నా మాటవిని. ఆ డబ్బు ఖర్చుపెట్టుకొందాయిరా. జాన్‌లోక్ హాస్పిటల్లో చూపిద్దాం. లేదా ఢిల్లీ తీసుకుపోయి వెల్లింగ్‌డన్ హాస్పిటల్లోనో, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోనో ఆపరేషన్ చేయిద్దాం-అక్కడా భాగవదంటావా-కొన్నివేలు నీవి కాదనుకో-ఏ అడ్వాన్స్‌డ్ కంట్రీలోనో చూపించవచ్చు-ఏ మాత్రం అవకాశం వున్నా కాలు బాగవకపోదు. అవకాశం లేదంటారా. యిక మనం చేయగలిగేది కూడా ఏదీ వుండదు!"

"నువ్వేన్నయినా చెప్పరా నేను మాత్రం బాబాగారి దగ్గరకి శారదను తీసుకువెళ్ళటానికే నిశ్చయించుకున్నాను. ఈ విషయంలో నా నిర్ణయం మారదు!" దృఢంగా అన్నాడు మామయ్య.

మామయ్య కళ్ళల్లోకి సూటిగా చూశాను. ఆయన ఎంతగట్టి నిర్ణయం తీసుకున్నాడో చెబుతున్నాయా కళ్ళు. అంతేకాదు ఆ కళ్ళల్లో, శారద మామూలుగా అవుతుందనే ఆశ ప్రస్ఫుటంగా కనపడుతున్నది.

ఆయన అంత దృఢమైన నిశ్చయం చేసుకున్నాక, అది మార్చాలని ప్రయత్నించటం అవివేకం. అందుకనే యిక నేనేమీ మాట్లాడలేదు.



రాజీ

"ఇహ మా ఆవిడ నన్ను కొట్టి లేదుగా...." అన్నాడు. అప్పారావు సుబ్బారావుతో.

"ఏం?....ఆమెతో రాజీ పడ్డావా?" అడిగాడు సుబ్బారావు.

"కాదు....నేను రాజీ పడలేదు. నేను మొగాడ్ని....ఆవిడ చిన్న చచ్చిపోయిందిలే...." చెప్పాడు అప్పారావు.

—ఎ. ఆర్. ప్రభావతి (విజయవాడ)

ప్రక్కనేవున్న శారదనుచూశాను. తోటకూరకాడలావున్న కాలును వేలాడేసి, పాకుతూ వస్తున్నది.

దగ్గరకు తీసకుని, నుదుటిమీద ముద్దు పెట్టుకున్నాను.

తర్వాత కొన్ని గంటలు శారదతో కబుర్లు చెప్పి, బొంబే ట్రెయిన్‌కోసం బయల్దేరాను.

యిది జరిగి నాలుగునెలలు గడిచిపోయాయి.

ఈలోగా మామయ్యకు మూడు ఉత్తరాలు రాసినా జవాబులేదు.

అందుకే రామకృష్ణ పెళ్ళికి గుంటూరు పోతూ, హైద్రాబాద్‌లో కావాలనిదిగాను.

"విద్యానగర్ మే కిధర్ సాబ్" అంటున్నాడు రిక్షా అతను.

మసీదు పక్కసందులో రిక్షా ఆపించి, దిగాను.

అతను అడిగిన దానిమీద ఒక రూపాయి ఎక్కువిచ్చి సూట్‌కేస్‌ను అందుకున్నాను.

డిసెంబర్ నెల చలి, చెవుల్లో చల్లగా గుంయిమంటున్నది.

"ఏరోయ్-ఎప్పుడు రావటం-రారా-అంటూ గుమ్మందగ్గరే ఎదురొచ్చి-లోపలికి తీసుకెళ్ళాడు మామయ్య.

యాంత్రికంగా అన్నిపనులూ కానిస్తున్నా, శారద విషయం నేను మామయ్యని అడగలేదు, మామయ్యకూడా ఆ విషయం ఏమీ చెప్పలేదు.

మంచంమీద దుప్పటి కప్పుకుని నిద్ర

మార్నింగ్ వాక్

రాగతి పండరి



పోతున్న శారదకు, కాలు బాగయిందోలేదో మాత్రం అర్థంకాలేదు.

కాని ఒకటి మాత్రం గ్రహించాను. భోజనాలగదిలో బాబాగారి ఫొటో పెద్దది పెట్టివుంది. యింతకు ముందు ఎప్పుడూ, దాన్నక్కడ చూశ్చేదు నేను. ఆ ఫొటోకి పూల దండలు, కుంకుమ, విభూతి, చందనం, ఫొటో ముందు పూజా సామాగ్రి. యివన్నీ చూడగానే ఒక క్షణం, శారదకు నయమయిపోయిందేమో అనిపించింది. అంతకన్నా నాకు కావలసింది మాత్రం ఏముంటుంది కనుక. కానీ-ఎలా? అదెలా సాధ్యం-హేతువాదం, శాస్త్రజ్ఞానం, మూఢ నమ్మకాలముందు తలవంచాల్సిందేనా?

భోజనంచేసి వాలు కుర్చీలో పడుకున్నాక, వక్కపొడి నముల్తూ నెమ్మదిగా అడిగాను "మామయ్యా-యిప్పుడు శారద కెలావుంది?" అని.

మామయ్య కుర్చీలో సర్దుకున్నాడు. ఒక్క క్షణం ఆగి అన్నాడు "చెబుతారా, అన్నీ వివరంగా చెబుతాను"

కానీ కొన్ని నిముషాలు ఏమీ చెప్పలేదు.

ఈ లోపల అత్తయ్యవచ్చి, అక్కడే క్రింద కూర్చుంది, మా మాటలు వింటానికి.

"కిషన్‌రావ్ చెప్పిన తర్వాత, నేనూ, మీ అత్తయ్య, శారదను తీసుకుని, ఆవూరువెళ్ళాం. అబ్బ ఏమీ జనంరా అక్కడ, తండోప తండాలుగా వస్తున్నారు, బాబాగారి దర్శనంకోసం. బాబాగారు దర్శనం అందరికీ యిచ్చినా, అందరి దగ్గరకీ రావటంలేదు. రోజుకి అయిదారుగురిని పిలచి, కష్టసుఖాలు కనుక్కొని విభూతి, ఫొటోలు, శివలింగాలు యిలాటివి యిస్తున్నారు. బాబాగారు పిలిచేదాకా మనంవేచి వుండాలి అన్నమాట. మేము అక్కడే సత్రంలో వున్నాం. రోజూ ఆయన దర్శనం చేసుకునే వాళ్ళం. ఆయన మమ్మల్ని చూసి చేయి ఎత్తి ఆశీర్వదించేవారే కావి, పిలిచేవారు కారు. అలానే ఇరవై రెండు రోజులు గడిచాయి. ఎంత ఓర్పుగావున్నా, అన్ని రోజులు అయినా పిలవకపోయేసరికి విసుగువచ్చేసింది. ఇరవై మూడో రోజున, బాబాగారు దర్శనమిచ్చిన వెంటనే, చిరునవ్వు నవ్వుతూ, చేత్తో దగ్గరకు రమ్మని పిలిచారు "చలపతిరావుగారూ-ఎలా వున్నారు?" అన్నారు దగ్గరకు వెళ్ళగానే—"

ఆయన తన మహాత్యంవల్లనే మీమామయ్య పేరుకూడా తెలుసుకున్నార్రా-పేరు పెట్టి పిలవటమేకాదు. మీ శారదకు కాలు పనిచేయదుకదా, ఏమీ ఫరవాలేదు. నా మీద నమ్మకం పెట్టుకోండి. రోజూ ఈ విభూతి తినిపించండి అని వెంటనే గాల్లోంచి గుప్పెడు విభూతి తీసి యిచ్చారు. అలానే గాల్లోంచి ఒక ఫొటో, శివలింగంకూడా తీసియిచ్చారు. ఆ విభూతి యిస్తూ, రోజూ పూజచేస్తే, నెలరోజుల్లో తగ్గిపోతుందన్నాడు ఆ మహానుభావుడు" అత్తయ్య దణ్ణం పెట్టుకుంటూ అన్నది.

"ఆ గుప్పెడు విభూతికి డబ్బులెన్ని తీసుకున్నాడు?" అడిగాను.

"అలా అపచారం మాటలు మాట్లాడకు. ఆయన నోరెత్తికానీ అడగలేదు. కానీ నేనే ఆశ్రమంకోసం అని నాకు తోచినదేదో యధాశక్తి యిచ్చాను. అంతే"

అంటే కొన్ని వేలుయిచ్చి వుంటాడు మామయ్య. నోరెత్తి కానీ అడగకపోయినా, బాగా నమ్మకం ప్రచారంద్వారా కలిగించి, 'యధాశక్తి' డబ్బు గుంజేయటం అందరికీ సాధ్యపడకపోయినా, సాధ్యమయేట్టు చేయగలిగినప్పుడు, ఆ నమ్మకం వేలుకాదు, లక్షల్లో డబ్బు సంపాదించి పెడుతుంది మరి!

"ఆయన నెలరోజులే అన్నా మేము దాదాపు మూడు నెలలనుంచీ, రోజూవిభూతి శారదకు యిస్తున్నాం. ఈ వీధిలో వాళ్ళందర్నీపిలిచి, రోజూ భజనలు చేస్తున్నాం. ఆ మహానుభావుడి దయవల్ల శారదకు నయమవుతే...."అత్తయ్య యింకా దణ్ణాలు పెట్టుకుంటూ అంటున్నది.

"యిప్పుడు శారదకెలావుంది? తగ్గిందా?" అని అడగబోతూ ఆగిపోయాను.

కారణం మరేంలేదు-శారద నెమ్మదిగా పాక్కుంటూ వస్తున్నది. తోటకూర కాడలా వాడిపోయిన కాలు ఈడ్చుకుంటూ వస్తున్నది.

ఏమీ మాట్లాడకుండా, లేచివెళ్ళి, శారదను ఒడిలోకి తీసుకుని, బుగ్గమీద ప్రేమగా ముద్దు పెట్టుకున్నాను.

"పూర్వజన్మలో ఏ పాపం చేసుకుందో-ఈ జన్మలో యిలా అనుభవిస్తున్నది-ఆ మహానుభావుడు, ఎంత మహాత్యం చూపిస్తే మాత్రం ఏం లాభం! దాని కర్మ ఎప్పుడు పరిపక్వం అవుతుందో-అప్పుడేదాని కాలు బాగుపడుతుంది!" అంటున్నది అత్తయ్య.

ఆ రాత్రి నాకు నిద్ర పట్టలేదు.

మర్నాడు తెల్లవారు ఝామునే, చలిలోలేచి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో గుంటూరు వెడదామని బయల్దేరుతున్నాను.

నిద్రపోతున్న శారదనుచూస్తూ "మనది కర్మభూమి మామయ్యా-ఖర్మభూమి" కసిగా అంటూ, వడివడిగా బయటకు అడుగులు వేశాను.

మూడిళ్ళుదాటిన తర్వాత వస్తుంటే-కిటికీలోంచి కిషన్‌రావ్ కనపడ్డాడు. వెనకాల దిళ్ళు అద్దం పెట్టుకుని మంచంమీద కూర్చుని ఆయాసపడుతున్నాడు. ✱



సరి!

రాధ, గోపి ప్రేమించుకున్నారు.

"డార్లింగ్! నాకొచ్చే జీతం మనిద్దరికీ సరిపోతుందంటావా?" అన్నాడు గోపి.

"నాకు సరిపోతుంది. మరి నీ సంగతే....?" గోముగా అంది రాధ.

—ఎ.ఆర్. ప్రభావతి (విజయవాడ)

